E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

(తేదీ) 05-09-2025 (వారం) శుక్రవారం హైదరాబాద్ e-kaburu.com



ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఈ-కబురు

నేడు గురుపూజోత్సవం » 3లో

# ఎరువుల దుకాణంపై రాళ్ల దాడి



» మానుకోటలో రైతుల తిరుగుబాటు
» దుకాణం ముందు నిప్పు
» యూరియా కోసం అన్నదాతల ఆందోళన
» హుస్నాబాద్‌లో పొన్నం ఆఫీసు వద్ద ధర్నా
» పలు జిల్లాల్లో రాస్తారోకోలు

తరువాయి 3లో

## వరద నష్టాలకు శాశ్వత పరిష్కారం: సీఎం రేవంత్



» బాధితులందరినీ ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిది: కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్ భరోసా
» వందేళ్లలో రాని వరదలొచ్చి భారీ నష్టం జరిగింది.. మళ్లీ వరదలు వచ్చి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటాం
» దీనికోసం అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి
» విపత్తు నిర్వహణలో కామారెడ్డి జిల్లాలో అమలు చేసే విధానం
» రాష్ట్రమంతటికీ విస్తరిస్తాం మీ కష్టాలు చూసి తగిన సాయం
» అందించేందుకే వచ్చా.. ఇళ్లు కూలిపోయిన పేదలకు ప్రత్యేక కోటా కింద ఇళ్లు మంజూరు చేస్తాం
» కొడంగల్‌తో సమానంగా కామారెడ్డి అభివృద్ధి చేస్తామని వెల్లడి
» కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులతో కలిసి పర్యటన
» వరద నష్టంపై అధికారులతో సమీక్ష

ఈకబురు, కామారెడ్డి: 'వందేళ్లలో రాని వరదలొచ్చి పెద్ద నష్టమే జరిగింది. తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలి. విపత్తు నిర్వహణలో కామారెడ్డి జిల్లాలో అమలు చేసే విధానం రాష్ట్రమంతటికీ విస్తరిస్తాం. ఇందుకు ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారానికి సమగ్ర నివేదిక రూపొందించాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లాలో గురువారం వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం పర్యటించి బాధితులతో మాట్లాడారు. నష్టపోయిన రైతులందరినీ ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మీ కష్టాలు చూసి తగిన సాయం అందించాలన్న ఉద్దేశంతోనే తాను వచ్చానని చెప్పారు. మళ్లీ వరదలు వచ్చి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు. జిల్లా అధికారులంతా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవ నివేదికలు

తరువాయి 2లో

## చిన్నారుల చాక్లెట్లపైనా భారీగా పన్ను వేశారు కాంగ్రెస్‌పై మోదీ ధ్వజం

ఈ-కబురుఈ-కబురు, :వస్తు-సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోదీ స్పందించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దీపావళి, ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ .. పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తువుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు.



తరువాయి 2లో

## రాష్ట్రపతి ముర్ము కొత్త కారుకి జీఎస్టీ వర్తిస్తుందా?

» 2లో



# వరద సాయం
## రూ.16,732 కోట్లివ్వండి



» తెలంగాణలో వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి
» ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5018.72 కోట్ల నష్టం
» గతేడాది రూ.11,713 కోట్ల నష్టానికీ సాయం అందలేదు
» గత, ప్రస్తుత సాయం కింద 16,732 కోట్లు అందించండి
» త్వరలోనే కేంద్ర బృందాలను రాష్ట్రానికి పంపుతామని అమిత్ షా హామీ
» ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు సాయం చేయాలని కేంద్ర మంత్రి నిర్మలకు భట్టి, తుమ్మల వినతి

తరువాయి 2లో

## రోడ్లు సరిచేయకపోతే ప్రభుత్వానికి ఫైన్ ఎవరు వేస్తారు?"



» వ్యక్తిగత అనుభవమే నిరసనకు మూలం
» రోడ్ల దుస్థితిపై ప్రశ్నల వర్షం
» నడిరోడ్డుపై వినూత్న ప్లకార్డ్ ధర్నా
» సోషల్ మీడియాలో వైరల్, ప్రజల మద్దతు
» పోలీసుల స్పందన – శాంతియుత నిరసన

తరువాయి 2లో

## నాకోసం ప్రార్థిస్తూ ఉంటుంది, సారీ అమ్మా..



## బెంబేలెత్తిస్తున్న ప్రముఖ బ్యాంక్ రిపోర్ట్

» 4లో



## 13న మణిపూర్‌కు మోదీ

మిజోరంలోనూ పర్యటించనున్న ప్రధాని



తరువాయి 2లో



## ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్‌కు దోచిపెడతారు?

సభ్యత్వం పేరుతో వసూలు చేసిన పైసల లెక్కలన్నీ తీస్తా
చైనాతో సంబంధాలు మెరుగుపర్చినా మోదీకి థ్యాంక్స్ చెప్పరా?
గ్రానైట్ వ్యాపారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ చురకలు

» 2లో

## జీఎస్టీ భేటీలో హైడ్రామా



పన్ను తగ్గింపుపై 4 రాష్ట్రాల అభ్యంతరం
తమకు పరిహారం ఇవ్వాలని డిమాండ్
ఓటింగ్‌కు వెళ్దామన్న మరో రాష్ట్ర మంత్రి
అంగీకరించిన ఆర్థిక మంత్రి నిర్మల

తరువాయి 2లో

## రెండేళ్లలో ఎస్ఎల్‌బీసీ



2027 డిసెంబరు తొమ్మిదినాటికి పూర్తి కావాలి.. నిపుణుల సేవలు వాడుకోండి

గతంలో జరిగిన తప్పులు పునరావృతం కావొద్దు.. సమీక్షలో సీఎం రేవంత్

» 3లో



## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

గ్రామస్థాయి వరకు రెవెన్యూ సేవలు... ఐదువేల మంది జీపీవోల నియామకం

» 2లో

మొదటి పేజీ తరువాయి

# వరద సాయం రూ.16,732 కోట్లివ్వండి



ఈకబురు, న్యూఢిల్లీ: తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలను జాతీయ విపత్తుగా పరిగణించి ప్రత్యేక సాయం అందించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు. వర్షాలతో భారీగా పంట, ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని, కేంద్రం తక్షణమే సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఢిల్లీలో అమిత్ షా అధికారిక నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఆగస్టు 25 నుంచి 28వ తేదీ వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని.. కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో భారీ విధ్వంసం జరిగిందని తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5,018 కోట్ల మేర నష్టం జరిగిందని వివరించారు. గతేడాది ఖమ్మంతోపాటు పరిసర జిల్లాల్లో భారీవర్షాల కారణంగా రూ.11,713 కోట్ల మేరకు నష్టం వాటిల్లగా, అప్పుడే దీనికి సంబంధించిన నష్ట అంచనా నివేదికను కేంద్రానికి పంపామని గుర్తుచేశారు. ఈ రెండేళ్లకు కలిపి రూ.16,732 కోట్ల సాయాన్ని తక్షణమే అందించాలని కోరారు.

**ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు నిధులివ్వండి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు. ఢిల్లీలో ఆమె కార్యాలయంలో గురువారం కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహారం అనే రెండు సవాళ్లను పరిష్కరించడానికి ప్రవేశపెట్టిందే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రాం అని వివరించారు. 105 అత్యాధునిక రెసిడెన్షియల్ క్యాంపస్‌లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. ఈ సమగ్ర విద్యా విధానం కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశామని చెప్పారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రూ.110 కోట్లు ఇవ్వండి

రూరల్ రోడ్ కనెక్టివిటీ ప్రోగ్రాం కింద ఖమ్మంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రూ.110 కోట్లు ఇవ్వాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు. ఢిల్లీలో గురువారం పెమ్మసానితో తుమ్మల భేటీ అయ్యారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో గిరిజనులు అధికంగా నివసిస్తున్నారని, ఈ ప్రాంతంలో సిమెంట్ కాంక్రీట్ డ్రైనేజింగ్ నెట్‌వర్క్ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని తుమ్మల మీడియాకు వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

# రోడ్లు సరిచేయకపోతే ప్రభుత్వానికి ఫైన్ ఎవరు వేస్తారు?"



ఈకబురు,బైక్ మీద వెళ్తుంటే ట్రాఫిక్ పోలీసులు మధ్యలో ఆపి హెల్మెట్ ఉందా? లైసెన్స్ ఉందా? RC ఉందా? పొల్యూషన్ సర్టిఫికెట్ ఉందా అని సవాలక్ష ప్రశ్నలడిగి... ఏ ఒక్కటి లేకపోయినా భారీగా ఫైన్ లు వేసి, వాటిని ముక్కు పిండి మరీ వసూలు చేస్తారు. కొన్నిసార్లు కేసులు బుక్ చేసి కోర్టుల చుట్టూ తిప్పిస్తారు. చిన్నస్థాయి ఉద్యోగులు అయితే వారి జీతంలో పది శాతం వీటికే పోతుంది. అయితే ఈ వ్యవహారంపై ఓ కామన్ మ్యాన్ నడిరోడ్డుపై వినూత్న నిరసనకు దిగాడు. మా దగ్గర ఏ ఒక్కటి లేకపోయినా వందల రూపాయలు ఫైన్ల రూపంలో వసూలు చేస్తున్నారు, మరి మేము ప్రయాణించే రోడ్లు సరిగా లేకుండా, గుంతలమయంగా ఉన్నాయి, వాటికి మీరు ఎంత ఫైన్ కడుతున్నారంటూ నడిరోడ్డుమీద నిరసనకు దిగాడు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ శ్యామ్ కుమార్ అనే వ్యక్తి .. 'పోలీసు కమిషనర్, కలెక్టర్ గారూ.. రోడ్డుమీద వెళ్తున్నపుడు ఏది లేకపోయినా ఫైన్ కడుతున్నాను. అసలు రోడ్లే సరిగా లేవు కదా, మరి మీరు నాకెంత ఫైన్ కడతారు' అని ప్లకార్డ్ ప్రదర్శిస్తూ.. కరీంనగర్‌జగిత్యాల ప్రధాన రహదారిపై ధర్నాకు దిగాడు. అటుగా వెళ్తున్నవారంతా ఆసక్తిగా గమనించి, నిజమే కదా అనుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని, అతన్ని సముదాయించే ప్రయత్నం చేసి విఫలం అయ్యారు. అయితే ఈ తతంగాన్ని అంతా ఓ వ్యక్తి వీడియో తీసి నెట్లో పోస్ట్ చేయగా... ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వేలాది నెటిజన్స్ శ్యామ్ నిరసనను ప్రశంసిస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

# వరద నష్టాలకు శాశ్వత పరిష్కారం: సీఎం రేవంత్



మీ కష్టాలు చూసి తగిన సాయం అందించాలన్న ఉద్దేశంతోనే తాను వచ్చానని చెప్పారు. మళ్లీ వరదలు వచ్చి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు. జిల్లా అధికారులంతా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవ నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. ఇక్కడ అమలు చేసే ప్రణాళిక రాష్ట్రమంతటికీ విస్తరించేందుకు ఉపయోగపడుతుందని, విపత్తు నిర్వహణలో కామారెడ్డి జిల్లా మోడల్‌గా నిలవాలని చెప్పారు. మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్‌లతో కలిసి సీఎం హెలికాప్టర్ ద్వారా ఏరియల్ రివ్యూ చేశారు.

**రైతులను ఓదార్చిన సీఎం**

సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి ప్రత్యేక బస్సులో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. లింగంపేట మండలంలోని లింగంపల్లి కుర్దు వద్ద వరదలతో దెబ్బతిన్న వంతెనను, బూరుగిద్ద వద్ద కొట్టుకుపోయిన పంటలను పరిశీలించి రైతులను ఓదార్చారు. అక్కడి నుంచి కామారెడ్డి పట్టణంలో ముంపునకు గురైన జీఆర్ కాలనీకి వెళ్లి బాధిత కుటుంబాలతో మాట్లాడారు. ఇప్పటికే ప్రభుత్వపరంగా సాయం అందించామని, ఫార్మా, బీడీ కంపెనీల ద్వారా పిల్లల అవసరాలు తీరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సమీకృత కలెక్టరేట్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ సురేష్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, మదన్మోహన్‌రావ్, లక్ష్మీకాంతరావ్, భూపతిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌తో వరద నష్టంపై సుదీర్ఘంగా సమీక్షించారు. వరద నష్టంపై కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. నివేదికలు మార్గదర్శకాలకు లోబడి ఉంటేనే కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ సాయం తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. లేకపోతే మన ప్రతిపాదనలు తిరస్కారానికి గురై మొత్తం భారం రాష్ట్ర ప్రభుత్వం మీదే పడుతుందన్నారు. వరదలతో మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయని, పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడిందని, తక్షణమే మరమ్మతులు చేశామన్నారు. అంతకుముందు తాడ్వాయి మండలం ఎర్రాపహాడ్ శివారులోని హెలిపాడ్ వద్ద దిగిన రేవంత్‌రెడ్డికి షబ్బీర్‌అలీ, జిల్లా కలెక్టర్ సంగ్వాన్ స్వాగతం పలికారు.

**పక్షం రోజుల్లో పూర్తి స్థాయిలో రివ్యూ**

కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు సంబంధించి పదిహేను రోజుల్లో పూర్తి స్థాయిలో రివ్యూ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ లోపు అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి జరిగిన నష్టాలపై సరైన నివేదిక రూపొందించాలన్నారు. అలాగే, శాశ్వత పరిష్కారం చూపడానికి అయ్యే వ్యయానికి సంబంధించిన నివేదికలు కూడా తయారు చేయాలని ఆదేశించారు. వారం రోజుల్లో రెండు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులతో కలిసి మంత్రి సీతక్క సమీక్ష చేస్తారని, ఆ లోపు నివేదికలు రూపొందించాలన్నారు. ఆ తరువాత తాను అందరితో కలిసి సమీక్ష చేస్తానని తెలిపారు. వరదలతో ఇసుక మేటలు వేసిన పొలాలను సరి చేయడానికి అధికారులంతా సమన్వయం చేసుకుని ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

**యూరియా పంపిణీలో మార్పులు చేయాలి**

సహకార సంఘంలోనే యూరియా పంపిణీ చేయడం వల్ల వేలాది మంది రైతులు రావడం, వారికి సరిపోవడం లేదంటూ నెగెటివ్ ప్రచారం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అలాకాకుండా రెండు మూడు గ్రామాలకు ఒక కేంద్రాన్ని తెరిచి అక్కడి రైతులకు అక్కడే యూరియా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.

అధికారుల మధ్య సరైన సమన్వయం, సరైన ప్రణాళిక లేకపోవడంతో ప్రభుత్వం బద్నాం అవుతోందన్నారు. ఆస్పత్రుల్లో వైద్యుల హాజరుకోసం ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం అమలు చేయాలని వైద్యశాఖ అధికారులను సీఎం ఆదేశించారు. వైద్యులు ఎప్పుడు వస్తున్నారు, ఎప్పుడు పోతున్నారో తెలియాల్సిన అవసరం ఉందన్నారు.

**కొడంగల్‌తో సమానంగా కామారెడ్డి**

కామారెడ్డి నియోజక వర్గాన్ని కొడంగల్‌తో సమానంగా అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాను రాష్ట్రంలోని 119 నియోజక వర్గాలు చూడాలి కాబట్టి ప్రజలు స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి చెబితే తనకు చెప్పినట్టేనని, ఆయన సహకారంతో కామారెడ్డిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. జిల్లాలో వరదల కారణంగా దెబ్బతిన్న చెరువులను, రోడ్లను పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారు. ఇళ్లు కూలిపోయిన పేదలకు ప్రత్యేక కోటా కింద ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల సాయం అందిస్తున్నామని, అలాగే పశువులు చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకుంటామని చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

# చిన్నారుల చాక్లెట్లపైనా భారీగా పన్ను వేశారు కాంగ్రెస్‌పై మోదీ ధ్వజం



జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేదలు, మధ్యతరగతి, మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత.. ప్రతిఒక్కరికీ ప్రయోజనం ఉంటుంది. వీటివల్ల మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారమవుతుంది.

బీమా ప్రీమియం తగ్గుతుందా? - జీఎస్టీ రద్దుపై ఇన్సూరెన్స్ సంస్థలు ఏమంటున్నాయి?

హెయిర్‌క్లిప్‌లు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలి. ప్రస్తుతం రూ.లక్ష కోట్ల విలువైన వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం బయటకు వెళ్లకుండా ఆపగలిగితే ఎన్నో పాఠశాలలు నిర్మించుకోవచ్చు. చంద్రయాన్ విజయంతో శాస్త్రవేత్తలు కావాలనే కాంక్ష మన విద్యార్థుల్లో పెరిగింది. నూతన ఆవిష్కరణలకు సమయం ఆసన్నమైంది.

టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాదు.. యువతరానికి దారి చూపాలి. చిన్నారుల్లో డిజిటల్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించే బాధ్యత మనపై ఉంది. గ్యాంబ్లింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. గాంధీజీ నినాదం స్వదేశీ.. దాన్ని అందరం అమలు చేద్దాం. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయి. మేడిన్ ఇండియాపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి. మనదేశంలో తయారైన వస్తువులనే వాడాలి. ఇందుకు సంబంధించి ప్రతి ఇల్లు, దుకాణం బయట బోర్డులు కనిపించాలి" అని పిలుపునిచ్చారు.

# ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్‌కు దోచిపెడతారు?



ఈకబురు, కొత్తపల్లి (కరీంనగర్): గ్రానైట్ వ్యాపారులు గత 20 ఏళ్లుగా బీఆర్ఎస్ పార్టీకి దోచిపెడుతూనే ఉన్నారని, ఇలా ఇంకెన్నాళ్లు దోచిపెడతారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ ఇండస్ట్రీ నుంచి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షలదాకా.. దాదాపు 350 నుంచి 500 షాపుల వరకు డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం ఉందని, ఆ సొమ్మును ఏం చేశారో చెప్పాలని అన్నారు. గ్రానైట్ వ్యాపారుల నుంచి రూ.వెయ్యికోట్లు తీసుకున్నట్లు తనపై కొందరు దుష్ప్రచారం చేసినా ఎవరూ ఖండించలేదని వ్యాపారులపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని మానకొండూర్, చింతకుంటలో గురువారం గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన సంజయ్‌కు పలువురు గ్రానైట్ వ్యాపారులు ఎదురుపడ్డారు. ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లొచ్చాక ఆ దేశంతో వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయని, గ్రానైట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉందని అసోసియేషన్ నేతలు చెప్పగా.. సంజయ్ స్పందిస్తూ కనీసం ప్రెస్‌మీట్ పెట్టి మోదీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు? అంటూ నిలదీశారు. 20 ఏళ్లుగా బీఆర్ఎస్‌కు దోచిపెడుతూనే మీలో కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటుండగా.. మరికొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను పెంచుకుంటూ ఆ సొమ్ముతో రాజకీయాలు చేస్తూ.. మాలాంటోళ్లను ఓడగొట్టాలని చూస్తారని చురకలంటించారు. గ్రానైట్ అసోసియేషన్ కేంద్రానికి చెల్లించింది రూ. 300 కోట్లకు మించి లేదని, కానీ రూ. వెయ్యి కోట్లు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఆగ్రహించారు. ఎవ్వరికీ పైసలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని కల్పిస్తానని, సమాజానికి సేవ చేసే కార్యక్రమాలు చేయాలని సంజయ్ సూచించారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం



**నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు: మంత్రి పొంగులేటి**

ఈకబురు, హైదరాబాద్:గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని గ్రామపాలనాధికారుల (జీపీవో) నియామకం ద్వారా నిలబెట్టుకున్నట్టు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. భూసమస్యలపై తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా రైతులకు మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా గ్రామస్థాయిలో జీపీవో సేవలను ఒకటి రెండు రోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జీపీవోలకు హైటెక్స్‌లో నియామక పత్రాలను అందజేస్తామన్నారు. గురువారం సచివాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడారు. జీపీవోలుగా విధులు నిర్వర్తించడానికి ఆసక్తి చూపిన వీఆర్వో, వీఆర్ఏలకు రెండు విడతల్లో నిర్వహించిన రాత పరీక్షల్లో 5,106 మంది ఎంపికయ్యారని తెలిపారు. సీఎం ఆలోచనకు అనుగుణంగా గ్రామస్థాయి వరకు రెవెన్యూ సేవలు అందించాలనే లక్ష్యంతో గ్రామ పరిపాలనాధికారులను నియమిస్తున్నట్టు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూసమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టినట్టు చెప్పారు. సర్వే విభాగాన్ని కూడా బలోపేతం చేస్తున్నట్టు తెలిపారు. మొదటి విడతలో 7వేల మందికి లైసెన్స్‌డ్ సర్వేయర్ శిక్షణ ఇవ్వడంతోపాటు అర్హత పరీక్ష నిర్వహించామన్నారు. గత నెల 18వ తేదీ నుంచి రెండో విడతలో మూడు వేల మందికి 21 జిల్లాల్లో శిక్షణ ప్రారంభించినట్టు మంత్రి వివరించారు.

# జీఎస్టీ భేటీలో హైడ్రామా



ఈకబురు,న్యూఢిల్లీ, దేశంలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) అమల్లోకి వచ్చిన ఎనిమిదేళ్ల తర్వాత భారీ సంస్కరణలు తీసుకొచ్చారు. అయితే, బుధవారం ఢిల్లీలో జరిగిన జీఎస్టీ మండలి సమావేశంలో హైడ్రామా చోటుచేసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. జీఎస్టీ మండలి భేటీ తర్వాత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల మీడియాతో మాట్లాడుతూ.. జీఎస్టీ తగ్గింపు నిర్ణయాన్ని ఏకగ్రీవంగా తీసుకున్నట్లు చెప్పారు. కానీ, జీఎస్టీ తగ్గింపు వల్ల తమకు భారీగా నష్టం వాటిల్లుతుందని ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయంపై బెంగాల్ కాస్త గట్టిగానే నిరసన వ్యక్తం చేసినట్లు తెలిసింది. వాస్తవానికి బుధవారం రాత్రి 7 గంటలకే జీఎస్టీ మండలి భేటీ ముగియాల్సి ఉంది. కానీ, బెంగాల్, కేరళ, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో.. రాత్రి 9.30 గంటల వరకు సమావేశం కొనసాగినట్లు తెలిసింది. వారి అభ్యంతరాలపై కేంద్ర మంత్రి నిర్మల స్పందిస్తూ.. రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. సుదీర్ఘంగా జరిగిన ఈ భేటీలో తొలుత బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల మంత్రులు జీఎస్టీ తగ్గింపునకు అంగీకరించినట్లు తెలిసింది. కర్ణాటక, కేరళ మంత్రులు మాత్రం పరిహారం ఇవ్వాల్సిందేనంటూ పట్టుబట్టినట్లు సమాచారం. ఈ అంశం పై చర్చను గురువారానికి వాయిదా వేయాలని కోరినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్ ఆర్థిక మంత్రి కల్పించుకొని.. జీఎస్టీ రేట్ల తగ్గింపునకు కర్ణాటక, కేరళ అంగీకరించకపోతే ఓటింగ్‌కు వెళ్దామని ప్రతిపాదించినట్లు సమాచారం. నిర్మల కూడా దానికి అంగీకరించగా.. బెంగాల్ మంత్రి కలగజేసుకొని కర్ణాటక, కేరళ మంత్రులకు నచ్చజెప్పినట్లు తెలిసింది. ఈ తతంగం వల్లే జీఎస్టీ తగ్గింపు ప్రకటన ఆలస్యంగా వెలువడినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# తెలంగాణలో కాల్పుల విరమణ ప్రకటించాలి

**మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి**

**పూర్వ విప్లవ విద్యార్థి వేదిక ప్రతినిధులు**

ఈకబురు ,తెలంగాణలో కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని కోరుతూ 7,500 మంది సంతకాలతో ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లు పూర్వ విప్లవ విద్యార్థి వేదిక ప్రతినిధులు వెల్లడించారు. అందులో ప్రకాశ్‌రాజ్, వేణు ఉడుగుల, తమ్మారెడ్డి భరద్వాజ, ఉమామహేశ్వరరావు తదితర సినీ ప్రముఖులతో పాటు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ప్రొ.ఘంటా చక్రపాణి, మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, కవి కె. శివారెడ్డి లాంటి సామాజిక, రాజకీయ, సాహిత్య రంగాలకు చెందిన వారెంతో మంది ఉన్నారని తెలిపారు. పూర్వ విప్లవ విద్యార్థి వేదిక సభ్యులు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం కాల్పుల విరమణను అధికారికంగా ప్రకటించాలని కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ప్రముఖ సామాజిక వేత్త ఆచార్య హరగోపాల్ కోరారు.



మొదటి పేజీ తరువాయి

# నేడు గురుపూజోత్సవం



## ల్పకళా వేదిక ఆడిటోరియంలో కార్యక్రమం
## 49 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు
## ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఈకబురు, హైదరాబాద్: ఉత్తమ ఉపాధ్యాయుడు, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం గురుపూజ దినోత్సవాన్ని నిర్వహించనుంది. హైదరాబాద్ శిల్పకళా వేదిక ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని విద్యాశాఖ వెల్లడించింది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి , మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కార్యక్రమంలో పాల్గొంటారని విద్యాశాఖ తెలిపింది. ఈ సందర్భంగా 49 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ఇవ్వనున్నారు.

**ఆహ్వానంపై సర్వేపల్లి పేరేది?**

ఇదిలా ఉండగా ఉపాధ్యాయుడి స్థాయి నుంచి రాష్ట్రపతి వరకూ ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరును విద్యాశాఖ రూపొందించిన ఆహ్వాన పత్రికపై ముద్రించలేదని సమాచారం. ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల పేర్లను ముద్రించేందుకు ఆరాట పడ్డ విద్యాశాఖ.. సర్వేపల్లి ఫొటోను మాత్రమే ప్రచురించి వదిలేసిందని విమర్శలు వస్తున్నాయి. దీనిపై విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మదన్‌ను వివరణ కోరగా.. గత ఏడాది ఆహ్వాన పత్రికలో కూడా లేదని, అందుకే ముద్రించలేదని తెలిపారు

# రాష్ట్రపతి ముర్ము కొత్త కారుకి జీఎస్టీ వర్తిస్తుందా?



ఈ-కబురు ,ఐ: ఇటీవల జరిగిన GST కౌన్సిల్ మీటింగ్ లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా లగ్జరీ వస్తువులు, వాహనాలు, వినియోగంపై కేంద్ర జీఎస్టీ ని పెంచింది. అయితే తాజా నిర్ణయంతో పాటు, రెగ్యులర్ జీఎస్టీ విధింపులోను రాష్ట్రపతి ముర్ము (President Murmu)_ కొత్త BMW కి మినహాయింపు ఇచ్చింది. ఈ మేరకు GST కౌన్సిల్ ఇంటిగ్రేటెడ్ GST, పరిహార సెస్సు నుంచి మినహాయింపు కల్పిస్తూ కేంద్ర ఆదేశాలు ఇచ్చింది. రూ. 3.66 కోట్ల విలువైన ఆర్మర్డ్ సెడాన్ (Armored sedan) ప్రస్తుత మెర్సిడెస్-బెంజ్ S600 పుల్‌మ్యాన్ లిమోసిన్ స్థానంలో అందుబాటులోకి రాణుంది.

ఇది పూర్తిగా బుల్లెట్ ప్రూఫ్ వాహనం (Bulletproof vehicle) కావడం దీని ప్రత్యేకత స్వభావం కారణంగా పన్ను మినహాయింపు ఇచ్చినట్లు తెలుస్తుంది. అలాగే భారత ప్రథమ పౌరురాలు అయిన ద్రౌపది ముర్ము రక్షణ కోసం ఉపయోగించే వాహనం వాణిజ్య లగ్జరీ వస్తువు కాదని, దేశానికి వ్యూహాత్మక ఆస్తి అని, రాష్ట్రపతి భద్రత (రాష్ట్రపతి భద్రత)కు అవసరమని కౌన్సిల్ బావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. అయితే ప్రస్తుతం భారత్ ఇతర దేశాల నుంచి లగ్జరీ కారు దిగుమతిపై 28% IGST, ప్రాథమిక కస్టమ్స్ సుంకం, అదనపు సెస్‌తో సహా భారీ పన్ను భారాన్ని వేస్తుంది. అయితే జీఎస్టీ కౌన్సిల్ (GST Council) తీసుకున్న ఈ నిర్ణయం అత్యంత అరుదైన నిర్ణయాల్లో ఒకటిగా అధికారులు చెబుతున్నారు.

మొదటి పేజీ తరువాయి

# రెండేళ్లలో ఎస్ఎల్‌బీసీ




ఈకబురు, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ తవ్వకాన్ని 2027 డిసెంబరు 9వ తేదీకల్లా పూర్తి చేయాలని , అదే రోజున తెలంగాణ ప్రజలకు అంకితం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పనులు ఒక్కరోజు కూడా ఆలస్యం కావడానికి వీల్లేదని నిర్దేశించారు. జూబ్లీ హిల్స్‌లోని సీఎం నివాసంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పునరుద్ధణ చేపట్టిన తర్వాత ఒక్కరోజు కూడా పనులు ఆలస్యం కారాదని నిర్దేశించారు. ఈ ప్రాజెక్టు కేవలం ఫ్లోరోసిస్ పీడిత నల్గొండ జిల్లాకే కాకుండా యావత్ తెలంగాణకు అత్యంత కీలకమని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ పూర్తయితే ఒక్క రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీతో నీరు అందే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం నుంచి అక్కపల్లి రిజర్వాయర్ దాకా ఉన్న సమస్యలన్నీ పరిష్కారం కావాలన్నారు. ''టన్నెల్ తవ్వకాన్ని ఇన్‌లెట్ (శ్రీశైలం) నుంచి టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం) ద్వారా కాకుండా టన్నెలింగ్ బ్లాస్టింగ్ మెథడ్‌తో చేపట్టాలి. ఇందుకు అవసరమైన అనుమతులు సాధించాలి. సొరంగం తవ్వకానికి నిర్మాణ సంస్థ జేపీ అసోసియేట్స్ సర్వ సన్నద్ధంగా ఉండాలి. సింగరేణి నిపుణుల సేవలనూ వినియోగించుకోవాలి. టన్నెల్ తవ్వకానికి, నిరంతరం సీపేజీ నీటిని బయటికి తరలించడానికి విద్యుత్ సరఫరా చేయాలి. గతంలో జరిగిన తప్పులు, లోటుపాట్లు పునరావృతం కావద్దు. పకడ్బందీగా రక్షణ చర్యలు చేపట్టి ముందుకు సాగాలి'' అని నిర్దేశించారు. ఆర్మీ సహా ఆయా రంగాల్లో నిష్ణాతుల సేవలను వినియోగించుకోవాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో దేశ విదేశాల్లో చేపట్టే టన్నెల్ ప్రాజెక్ట్‌లకు ఆదర్శంగా ఉండేలా ఎస్ఎల్బీసీ నిర్మాణం పూర్తి చేయాలని.. ఇదొక కేస్ స్టడీగా ఉండాలని చెప్పారు. ఇందుకు అవసరమైన అన్ని అనుమతులు, నిర్ణయాలు తీసుకునేందుకు ఈనెల 15లోగా క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయాలని సీఎస్‌ను ఆదేశించారు. అటవీ శాఖ అనుమతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇన్‌లెట్.. ఔట్‌లెట్.. రెండు వైపుల నుంచి పనులు చేపట్టాలని.. అందుకు అవసరమైన యంత్ర పరికరాలతోపాటు సరిపడ నిపుణులు, కార్మికులను రంగం లోకి దింపాలని సూచించారు.

**గ్రీన్ చానల్‌లో నిధులు**

ఎస్ఎల్‌బీసీ పనులకు గ్రీన్ చానల్‌లో నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. మొత్తం 44 కిలోమీటర్ల సొరంగ మార్గానికి గాను ఇప్పటికే 35 కిలోమీటర్ల తవ్వకం పూర్తయిందని, మిగిలిన తొమ్మిది కిలోమీటర్లకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నట్టు ఇండియన్ ఆర్మీ కల్నల్ పరీక్షిత్ మెహ్రా వివరించారు. ప్రతి నెల 178 మీటర్ల సొరంగం తవ్వడం లక్ష్యంగా పెట్టుకుని జనవరి 2028 నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచంలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన హెలీబోర్న్ సర్వే నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఎన్‌జీఆర్ఐ ద్వారా దీనిని నిర్వహించనున్నారు. దీంతో సొరంగం తవ్వకాల సమయంలో ముందుగానే ప్రమాదాలను పసిగట్టే వీలుంటుంది.

# గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్ హబ్'గా తెలంగాణ

**ఏఐ' ఆర్అండ్‌డీ సెంటర్ ఏర్పాటు చేయండి**
**డీప్-టెక్, ఏఐ స్టార్ట్‌పలలో పెట్టుబడులు పెట్టండి**
**యూఏఈ ప్రభుత్వాన్ని కోరిన మంత్రి శ్రీధర్ బాబు**

ఈకబురు, తెలంగాణను 'గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్ హబ్'గా మార్చాలన్న తమ ప్రభుత్వ లక్ష్య సాధనలో యూ ఏఈ భాగస్వామ్యం కావాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. యూఏఈ పర్యటనలో భాగంగా ఆ దేశ ఏఐ, డిజిటల్ ఎకానమీ అండ్ రిమోట్ వర్క్ అప్లికేషన్స్ మంత్రి ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఓలామాతో గురువారం శ్రీధర్ బాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో తెలంగాణ భాగస్వామ్యంతో 'ఏఐ' ఆర్అండ్ డీ సెంటర్ ను ప్రారంభించేందుకు ముందుకురావాలని మంత్రి ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఓలామాను ఆహ్వానించారు. డీప్‌టెక్, ఏఐ స్టార్ట్‌పలలో పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ సావరిన్ ఫండ్స్, వెంచర్ క్యాపిటల్ సంస్థలకు మంచి అవకాశాలున్నాయన్నారు. గేమింగ్‌లో 'తెలంగాణయూఏఈ ఫ్యూచర్ స్కిల్స్ అకాడమీ' ఏర్పాటుకు ముందుకురావాలని యూఏఈ ప్రభుత్వాన్ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా యూఏఈ మంత్రి ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఓలామా మాట్లాడుతూ.. ఏఐ, డిజిటల్ ఎకానమీ, క్లౌడ్, క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, గేమింగ్ తదితర



రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. యూఏఈ ప్రభుత్వ ఏఐ ఆధారిత 'స్టార్ గేట్' ప్రాజెక్టులో తెలంగాణ కీలక భాగస్వామిగా మారాలని ఆకాంక్షించారు. త్వరలో యూఏఈలో నిర్వహించనున్న 'ఫిన్ టెక్ స్టార్టప్స్' సమ్మిట్‌లో తెలంగాణ కంపెనీలను భాగస్వాములను చేస్తామని చెప్పారు.

**సాంకేతిక లోపంతో 3 విమానాలు రద్దు**

సాంకేతిక లోపంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి వేర్వేరు మార్గాల్లో వెళ్లాల్సిన 3 విమాన సర్వీసులు రద్దయ్యాయి. హైదరాబాద్ తిరుపతి వెళ్లాల్సిన ఎస్‌జీ స్పైస్‌జెట్ 2138 సర్వీసు, శంషాబాద్‌శివమొగ్గ మధ్య తిరిగే ఎస్‌జీ 2708 విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో సర్వీసు రద్దు చేసినట్లు జీఎంఆర్ అధికారులు చెప్పారు. ఖతార్‌ఫిలిప్పీన్స్ వెళుతున్న సర్వీసు 'క్యూఆర్ 936' విమాన ప్రయాణికుడొకరు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. మరమ్మత్తు తర్వాత సాంకేతిక లోపంతలెత్తడంతో ఆ విమాన సర్వీస్‌నూ రద్దు చేశారు. మరోవైపు, ఢిల్లీలో భారీ వర్షాల వల్ల ఢిల్లీ శంషాబాద్ మధ్య నడిచే విమాన సర్వీసులు ఆలస్యంగా నడిచాయి.

# భారత్, చైనాలనే బెదిరిస్తారా?

ఈకబురు బీజింగ్: భారత్, చైనాలపై ఒత్తిడి తెచ్చేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నిస్తున్నారని రష్యా అధ్యక్షుడు పుతిన్ విమర్శించారు. శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలను నడిపే దేశాల నేతలపై వలసవాద కాలంనాటి వ్యూహాలను ప్రయోగించాలని చూడటం తగదని మందలించారు. 'భాగస్వాము'లతో వ్యవహరించాల్సిన తీరు అది కాదని స్పష్టంచేశారు. చైనా ఆయుధ ప్రదర్శనను వీక్షించడానికి బీజింగ్‌కు వచ్చిన ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ''భారత్, చైనాలు రెండూ జనాభాపరంగా పెద్ద దేశాలు. వాటికి రాజకీయ వ్యవస్థలు, సొంత చట్టాలు ఉన్నాయి. శిక్షిస్తామంటూ అలాంటి పెద్ద దేశాలకు చెప్పేముందు వాటికి ఎవరు నాయకత్వం వహిస్తున్నారనేది ఆలోచించాలి. తమ చరిత్రలో క్లిష్ట సమయాలను దాటిన అలాంటి దేశాలు ఎలా స్పందిస్తాయనేది గమనంలో తీసుకోవాలి. సార్వభౌమత్వంపై దాడికి దిగిన వలసవాదులతో దీర్ఘకాలం పోరాడిన చరిత్ర ఈ దేశాలకు ఉంది. వీటిలో ఏ దేశ నేత అయినా బలహీనంగా ఉంటే వారి రాజకీయ ప్రస్థానం ముగిసిపోతుంది. ఆ అంశం వారి వ్యవహారశైలిపై ప్రభావం చూపిస్తుంది. ఈ దేశాలు, వాటి నేతలపై ట్రంప్‌నకు ఉన్న అవగాహన సందేహమే'' అని పుతిన్ అన్నారు.

**మనిషి గరిష్ఠంగా ఎన్నాళ్లు బతకొచ్చో..!**

ఒక మనిషి జీవితకాలం గరిష్ఠంగా ఎన్నేళ్లు ఉండవచ్చనే అంశంపై పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య కాసేపు ఆసక్తికర చర్చ నడిచింది. ఆయుధ ప్రదర్శనను వీక్షించేందుకు వెళ్తున్నప్పుడు పుతిన్, జిన్‌పింగ్‌ల మధ్య జరిగిన సంభాషణ చైనా అధికారిక మీడియా సహా పలు అంతర్జాతీయ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారమైంది. ఒకప్పుడు 70 ఏళ్లు బతకడం అత్యంత అరుదుగా అనిపించేదని, ఇప్పుడు 70 ఏళ్లలోనూ యువకుడిగా ఉండొచ్చని జిన్‌పింగ్ అన్నారు. 'సైన్స్ అభివృద్ధి చెందుతున్న కొద్దీ మానవ అవయవాల మార్పిడి జరుగుతూనే ఉంటుంది. ప్రజలు ఎప్పటికీ యువకులుగానే మిగిలిపోతారు. బహుశా అమరత్వాన్ని సాధిస్తారేమో' అని పుతిన్ చెప్పినట్లు అనువాదకుడు వివరించగానే జిన్‌పింగ్ చిరునవ్వులు చిందించారు. ప్రజలు 150 ఏళ్లు జీవించే రోజులు ఈ శతాబ్దంలోనే వస్తాయేమోనని అన్నారు.



# సింగపూర్‌తో సంబంధాలు ప్రత్యేకం



ఈకబురు ఢీ: సింగపూర్‌తో భారత్ సంబంధాలు కేవలం దౌత్యపరమైనవి కావని అంతకు మించినవని ప్రధాని మోదీ అన్నారు. భారత పర్యటనకు వచ్చిన సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ గురువారం మోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ దేశాల మధ్య ఉన్న సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించుకోవాలని ఇరు దేశాల నేతలు నిర్ణయించుకున్నారు. కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, ఇతర డిజిటల్ సాంకేతిక రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలన్న ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. పహల్గాం దాడి సందర్భంగా భారత్‌కు మద్దతు తెలిపిన సింగపూర్‌ను మోదీ కొనియాడారు. ఉగ్రవాదంపై అన్ని దేశాలు ఏకం కావాలని, కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల్లో భారత్‌సింగపూర్ బంధం చాలా కీలకమని వాంగ్ తెలిపారు. విమానయానం, నైపుణ్యాభివృద్ధి, గ్రీన్‌డిజిటల్ షిప్పింగ్, స్పేస్ అండ్ డిజిటల్ ఇన్నోవేషన్, భవిష్యత్ తరం ఆర్థిక మౌలిక సదుపాయాల కల్పన రంగాల్లో ఇరు దేశాలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. మోదీ, వాంగ్‌లు.. జేఎన్‌పోర్ట్ పీఎస్ఏ టెర్మినల్ రెండో దశను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతోనూ సింగపూర్ ప్రధాని భేటీ అయ్యారు.

# ఎరువుల దుకాణంపై రాళ్ల దాడి



ఈ-కబురు ,మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం యూరియా బస్తాల కోసం రైతులు కన్నెర్ర చేశారు. ఎరువుల దుకాణం వద్ద బస్తాలు పంపిణీ చేస్తుండగా.. రైతులు ఎగబడగా యాజమాని షాపు మూసివేసి వెళ్లిపోవడంతో ఆగ్రహించిన రైతులు మూసివున్న దుకాణంపై ఇటుకలు, రాళ్లతో దాడి చేశారు. స్థానిక సూర్య థియేటర్ సమీపంలోని మన గ్రోమోర్ సెంటర్‌లో బుధవారం 330 (12 టన్నుల) యూరియా బస్తాలు వచ్చాయి. అయితే దుకాణం యాజమాని కొన్ని బస్తాలే ఇచ్చి రేపు మళ్లీ ఇస్తామని చెప్పి షాపు బంద్ చేసి వెళ్లిపోయాడు. గురువారం ఉదయం కూడా దుకాణం మూసివేసి వెళ్లిపోవడంతో ఆగ్రహించిన రైతులు దుకాణంపై ఇటుకలు, రాళ్లతో షాపుపై దాడి చేశారు. దుకాణం ముందు కర్రలు వేసి నిప్పు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు మన గ్రోమోర్ గోదాం తాళాలు పగులగొట్టి యూరియా బస్తాలను తీసుకువెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం షాపు యాజమానితో మాట్లాడి రైతులను క్యూలైన్‌లో నిలబెట్టి అందులో ఉన్న 180 బస్తాల యూరియాను రైతులకు అందించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో రైతులు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. వెంటనే యూరియా ఇవ్వాలంటూ నినాదాలతో హోరెత్తించారు. ఒక దశలో క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించారు. దీంతో పోలీసులు, రైతులకు మధ్య తోపులాట జరిగింది.

యూరియా పంపిణీ చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా గొల్లపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లిలో రాస్తారోకోలు నిర్వహించారు. గంటల కొద్దీ క్యూలో నిల్చున్నా యూరియా ఇవ్వడం లేదంటూ కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబర్‌పేటలో రైతులు వ్యవసాయ అధికారి మణిదీపికను దిగ్బంధించారు. భద్రాద్రి జిల్లా ఇల్లెందు వ్యవసాయ కార్యాలయం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో రైతులు ఆందోళనకు దిగారు. పది రోజులుగా తిరుగుతున్నా ఒక్క యూరియా బస్తా కూడా దొరకడంలేదంటూ మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ఇల్లెందు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై భారీ సంఖ్యలో రైతులు రాస్తారోకో నిర్వహించగా.. ఇద్దరు రైతులు పురుగు మందు డబ్బాలతో నిరసన వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా ధర్మారావుపేటలో వందలాది మంది రైతులు పంపిణీ కేంద్రానికి ఎగబడడంతో తోపులాట జరిగి.. పలువురు మహిళా రైతులు స్పృహ తప్పి పడిపోయారు.

**యూరియా పంపిణీకి సిరా గుర్తు !**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం తీలేర్ సింగిల్‌విండో వద్ద యూరియా కోసం రైతులు భారీ సంఖ్యలో పోటెత్తడంతో అధికారులు.. ఎన్నికల మాదిరిగా రైతుల వేళ్లకు సిరా గుర్తు వేసి.. టోకెట్లు ఇచ్చారు. అనంతరం వరుసగా యూరియా పంపిణీ చేశారు. గంటల కొద్దీ క్యూలో నిలబడిన స్పృహ తప్పి పడిపోయిన తీలేర్‌కు చెందిన రైతు మణెమ్మను ఆస్పత్రికి తరలించిన అనంతరం.. అధికారులు ఈ విధానాన్ని అమలు చేశారు.

**600 బస్తాల యూరియాతో లారీని పట్టుకున్న పోలీసులు**

దొడ్డిదారిన 600 బస్తాల యూరియాను తరలిస్తున్న లారీని వికారాబాద్ జిల్లా పరిగిలో పోలీసులు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మాదారంలోని పవన్‌ప్లైవుడ్ కంపెనీకి సంబంధించినదని, అయితే అది పరిశ్రమలకు ఉపయోగించే యూరియా అని కంపెనీ యాజమాన్యం చెప్పడంతో వ్యవసాయాధికారులకు లేఖ రాశామని పోలీసులు తెలిపారు




# 13న మణిపూర్‌కు మోదీ

ఈకబురు ,ఐజ్వాల్/న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: ప్రధాన మంత్రి మోదీ ఈనెల 13న మిజోరం, మణిపుర్ రాష్ట్రాల్లో పర్యటించే అవకాశం ఉంది. ఈ మేరకు తమకు సమాచారం అందిందని మిజోరంలోని పలువురు ప్రభుత్వ అధికారులు గురువారం వెల్లడించారు. అయితే, తుది ప్రయాణ ప్రణాళిక తమకు ఇంకా అందలేదని తెలిపారు. కాగా, మణిపుర్ అధికారులు మాత్రం ప్రధాని పర్యటనను నిర్ధారించలేదు. 2023 మే నెలలో మణిపూర్‌లో కుకీ, మైతీ తెగల మధ్య హింస చెలరేగిన తర్వాత ప్రధాని తొలిసారిగా ఆ రాష్ట్రంలో పర్యటించనున్నారు.

**శాంతి ఒప్పందంపై సంతకాలు..**

మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణకు రెండు ప్రముఖ కుకీజో గ్రూపులతో ప్రభుత్వం గురువారం ఒప్పందం చేసుకుంది. మణిపూర్ ప్రాదేశిక సమగ్రతను కొనసాగించడం, దుర్బల ప్రాంతాల నుంచి శిబిరాలను తరలించడం, రాష్ట్రంలో శాంతిస్థిరత్వం పునరుద్ధరణ కోసం కలిసి పనిచేయడానికి అంగీకరించిన నిబంధనలు, షరతులను ఒప్పందంలో పొందుపరిచారు. ఒప్పందంపై కేఎన్‌వో(కుకీ నేషనల్ ఆర్గనైజేషన్), యూపీఎఫ్(యునైటెడ్ పీపుల్స్ ఫ్రంట్) సంతకాలు చేశాయి. కేంద్ర హోంశాఖ, మణిపుర్ ప్రభుత్వం, కేఎన్‌వో, యూపీఎఫ్ ప్రతినిధులు గురువారం ఢిల్లీలో సమావేశమై ఈ మేరకు ఒప్పందం చేసుకున్నారు.



# బీమా ప్రీమియం తగ్గుతుందా? జీఎస్టీ రద్దుపై ఇన్సూరెన్స్ సంస్థలు ఏమంటున్నాయి?

**ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఇప్పటివరకు ఉన్న 18 శాతం వస్తు-సేవల పన్నును మినహాయించడాన్ని చరిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్నారు. ఇది లక్షలాది కుటుంబాలకు నేరుగా లబ్ధి చేకూరుస్తుందని ఇన్సూరెన్స్ కంపెనీలు పేర్కొంటున్నాయి. అయితే, బీమాపై జీఎస్టీ పూర్తిగా తొలగించినప్పటికీ పాలసీదారులకు పూర్తి ప్రయోజనం చేకూరుతుందా? అన్న విషయం చర్చనీయాంశమైంది.**

ప్రీమియం ఏ మేరకు తగ్గుతుంది..?
ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ పూర్తిగా తొలగించినప్పటికీ.. ఆ మేరకు వినియోగదారుడికి పూర్తి ప్రయోజనం ఉండకపోవచ్చనే వాదన వినిపిస్తోంది. కంపెనీలకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ఆదాయం రాకపోవడమే ఇందుకు కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. కార్యాలయ అద్దె, టెక్నాలజీ, కస్టమర్ సర్వీస్ వంటి సేవలు అందించినందుకు అయ్యే ఖర్చులను ఇన్‌పుట్ ట్యాక్స్ రూపంలో క్లెయిమ్ చేసుకుంటున్నాయి. ఇప్పుడు ప్రీమియంపై జీఎస్టీని తొలగించడంతో వీటిపై సందిగ్ధత నెలకొంది. బీమా సంస్థలు కూడా ఇదే అంశాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తున్నాయి. బేస్ ప్రీమియంను కొంతమేర పెంచే అవకాశాలున్నప్పటికీ.. మొత్తంగా పాలసీదారుడికి ప్రయోజనం చేకూరుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.




ఇన్సూరెన్స్ సంస్థలు ఏంటున్నాయి..?
రేట్ల హేతుబద్ధీకరణపై జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు దూరదృష్టితో కూడినవి. జీవిత బీమాపై జీఎస్టీను తొలగించడం అనేది 2047నాటికి పౌరులందరికీ బీమా అందించే లక్ష్యంలో తొలి అడుగు ఎల్ఐసీ సీఈవో, ఎండీ ఆర్ దొరైస్వామి

ఆరోగ్య, జీవిత బీమాలపై జీఎస్టీని తొలగించే చర్యలు విప్లవాత్మకమైనవి హిందూజా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ అశోక్ పీ హిందూజా

వైద్య ద్రవ్యోల్బణం భారీగా పెరుగుతున్న వేళ తాజా చర్య వినియోగదారుడికి నేరుగా లబ్ధి చేకూరుస్తుంది. కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. బీమా అందరికీ చేరువవడంతోపాటు దేశ ఆరోగ్య భద్రత బలోపేతమవుతుంది. బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవో తపన్ సింఘెల్

తాజా నిర్ణయంతో వినియోగదారుడికి నేరుగా ప్రయోజనం చేకూరుతుంది. అయితే, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌పై ఆందోళనలు నెలకొన్నందున, వాటి ప్రభావాలను నిశితంగా విశ్లేషిస్తున్నాం. పన్నులు తగ్గడంతో ప్రీమియం కూడా తగ్గుతున్నప్పటికీ.. ఏ మేరకు తగ్గుతుందనే విషయం ఐటీసీపైనే ఆధారపడి ఉంటుంది. హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ సీఎఫ్‌వో సమీర్ షా

జీఎస్టీ తొలగింపుతో ఆరోగ్య బీమా వినియోగం గణనీయంగా పెరుగుతుంది. తద్వారా అన్ని వర్గాల వారికీ చేరువవడంతోపాటు బీమా కవరేజీని పెంచుకోవడంలో దోహదపడుతుంది. ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ అండ్ సీఈవో సుబ్రతా మొండల్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ సంస్కరణ లక్షలాది కుటుంబాలకు సాయపడుతుంది. పాత కస్టమర్లకే కాకుండా బీమా పరిధిలోకి వచ్చేందుకు కొత్తవారిని ప్రోత్సహిస్తుంది మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవో జొయ్‌దీప్ సాహా దేశంలో పౌరులందర్నీ బీమా పరిధిలోకి తీసుకొచ్చే ప్రయత్నంలో ఇది చారిత్రక అడుగు అని ఇన్సూరెన్స్ బ్రోకర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐబీఏఐ) అధ్యక్షుడు నరేంద్ర భరింద్వాల్ పేర్కొన్నారు.

# అన్ని కార్ల ధరలు... ఎంత తగ్గనున్నాయంటే..!

**జీఎస్టీ శ్లాబుల మార్పులతో చిన్నకార్ల కు డిమాండ్ గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో 4 మీటర్ల కంటే తక్కువ పొడవున్న కార్లపై పన్ను భారం 10శాతం తగ్గనుంది. వీటితోపాటు రోజువారీ వాడుకొనే చిన్న బైకులకు రిలీఫ్ లభించింది.**





ఇప్పటికే ప్రభుత్వం ఆదాయపు పన్నులో రూ.12 లక్షల వరకు ఉపశమనం ఇవ్వడం, వడ్డీరేట్లు తగ్గడంతో ఆటోమొబైల్ రంగం పుంజుకోవడానికి అనువైన పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు జీఎస్టీ కోత ఈ జోరును మరింత పెంచనుంది. భారీ బైకులు, లగ్జరీ కార్లపై పన్నులు పెంచడంతో ప్రభుత్వం ఆదాయాన్ని బ్యాలెన్స్ చేసుకొంది.

**ఎవరికి లబ్ధి..?**
1500 సీసీలోపు ఉన్న డీజిల్, డీజిల్ హైబ్రిడ్ కార్లు, 1200 సీసీలోపు పెట్రోల్, పెట్రోల్ హైబ్రిడ్, సీఎన్‌జీ, ఎల్‌పీజీ కార్లకు కొత్త పన్ను శ్లాబ్ ప్రకారం సెస్సు కాకుండా 18శాతం ట్యాక్స్ పడనుంది. ఉదాహరణకు టాటా ఆల్ట్రోజ్, మారుతీ సుజుకీ, హ్యుందాయ్ ఐ10, ఐ20, రెనో క్విడ్ వంటి వాహనాల ధరలు తగ్గనున్నాయి. గతంలో ఈ వాహనాలపై 28శాతం పన్ను, ఇంధనం, ఇంజిన్ సామర్థ్యాన్ని బట్టి 13శాతం సెస్సు విధించేవారు. చిన్నకారు ధరలు రూ.610లక్షల మధ్య అనుకొంటే ప్రభుత్వ నిర్ణయంతో వినియోగదారులకు రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు మిగలనుంది. కాకపోతే కంపెనీలు ఎటువంటి కారణాలు చెప్పకుండా జీఎస్టీ లబ్ధిని వినియోగదారులకు బదలాయించాల్సి ఉంటుంది.
మోటార్ సైకిళ్లలో అత్యధిక మంది వినియోగించే బజాజ్ పల్సర్, హీరో స్ప్లెండర్ వంటి వాహనాలపై జీఎస్టీ కూడా 28 నుంచి 18 శాతానికి తగ్గనుంది.

**వీటిపై పన్ను పెంపు.. కానీ..**
350 సీసీకి మించిన సామర్థ్యంతో ఇంజిన్ ఉండే బైకులు ప్రీమియం శ్రేణి కిందకు వస్తాయి. ఎన్‌ఫీల్డ్, కేటీఎం వంటివన్నమాట. వీటిపై జీఎస్టీ 28 శాతం నుంచి 40 శాతానికి పెరిగింది. అదనంగా 3 శాతం సెస్సు విధించనున్నారు.
ఇక మధ్యశ్రేణి, భారీ ఎస్‌యూవీలపై కూడా పన్ను 28శాతం నుంచి 40శాతానికి చేరింది. వీటిపై ప్రస్తుతం 28శాతం జీఎస్టీ , 1722శాతం సెస్సు విధిస్తున్నారు. దీంతో పన్ను రేటు 4550శాతం మధ్యలోకి వెళుతోంది. కానీ, ఇప్పుడు నేరుగా జీఎస్టీ 40శాతం మాత్రమే విధించడంతో 510శాతం వరకు పన్ను మిగలనుంది. పన్ను రేటు పెరిగినా.. సెస్సు రూపంలో వినియోగదారులకు మిగులు లభిస్తోంది. ఈ శ్రేణిలోకి టాటా హారియర్, మహీంద్రా ఎక్స్‌యూవీ 700, మారుతీ గ్రాండ్ విటారా, హ్యుందాయ్ క్రెటా వంటి వాహనాలు వస్తాయి.

*** ఇక విద్యుత్తు వాహనాలపై 5శాతం జీఎస్టీ రేటు కొనసాగుతుంది.**

"ప్రభుత్వ నిర్ణయంతో ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు మరింత చౌకగా మారి రైతులకు అందుబాటులోకి వస్తాయి. వాణిజ్య వాహనాల ధరలు తగ్గుతాయి. వ్యక్తిగత వాహనాలను ఎక్కువ మంది వినియోగించే అవకాశం ఉంది. డిమాండ్‌ను మరింత పెంచేలా ఈ నిర్ణయాలున్నాయి" మహీంద్రా అండ్ మహీంద్రా ఆటోఫార్మ్ సెక్టార్ సీఈవో రాజేష్ జెజురికర్ పేర్కొన్నారు. 20252026 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ జూన్ నెలలకు ఆటోమొబైల్ రంగంలో ప్యాసింజర్ వాహనాల డిమాండ్ 1.4శాతం తగ్గింది. ఇక 1.01 మిలియన్ వాహనాలు మాత్రమే అమ్మారు. టూవీలర్స్ విభాగంలో కూడా డిమాండ్ 6.2శాతం పడిపోయింది.




# మరో అడుగు ముందుకేసిన స్టార్‌లింక్..

భారతదేశంలో ట్రయల్ శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను ప్రారంభించడానికి, ఎలాన్ మస్క్‌కు చెందిన 'స్టార్‌లింక్'.. టెలికమ్యూనికేషన్స్ విభాగం నుంచి తాత్కాలిక స్పెక్ట్రమ్ క్లియరెన్స్‌ను పొందిందని. దీంతో కంపెనీ తన కార్యకలాపాలను త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.స్పెక్ట్రమ్ క్లియరెన్స్ పొందటంతో.. స్టార్‌లింక్ ఇప్పుడు దాని గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్మించి, భద్రతా సమ్మతి పరీక్షలను నిర్వహిస్తుంది. దీనికోసం కంపెనీ ముంబై కేంద్రంగా 10 ప్రదేశాలలో బేస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది.
భారతదేశంలో తన గ్రౌండ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి ల్యాండింగ్ స్టేషన్ హార్డ్‌వేర్‌తో సహా పరికరాలను తీసుకురావడానికి స్టార్‌లింక్ దిగుమతి లైసెన్స్ కోసం దరఖాస్తు చేసింది. అంతే కాకుండా.. స్టార్‌లింక్ ఇటీవలే తన లెటర్ ఆఫ్ ఇంటెంట్ కింద అన్ని భద్రతా అవసరాలను తీర్చిన తర్వాత గ్లోబల్ మొబైల్ పర్సనల్ కమ్యూనికేషన్ బై శాటిలైట్ లైసెన్స్‌ను పొందిన తాజా ఆపరేటర్‌గా అవతరించింది. ఇప్పటికే 100 కంటే దేశాల్లో స్టార్‌లింక్ సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది.

**స్టార్‌లింక్ ఇంటర్నెట్ కోసం ఆధార్ వెరిఫికేషన్**
స్టార్‌లింక్ శాటిలైట్ కమ్యూనికేషన్స్.. ఈకేవైసీ వెరిఫికేషన్ కోసం ఆధార్‌ను ఉపయోగించడానికి యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియాతో ఇప్పటికే భాగస్వామ్యం కుదుర్చుకుంది. స్టార్‌లింక్ ఇంటర్నెట్ కోసం ఈకేవైసీ చేసుకున్న యూజర్లు హైస్పీడ్ ఇంటర్నెట్ ఆస్వాదించవచ్చు.

# భద్రతే లక్ష్యంగా కొత్త రూల్: నితిన్ గడ్కరీ



**ఇప్పటివరకు కార్లకు మాత్రమే న్యూ కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా సేఫ్టీ రేటింగ్ అందించేవారు. అయితే ఈ-రిక్షాలకు భద్రతా ప్రమాణాలను అందించడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా చర్యలను పెంపొందించడానికి ఈ చర్యను చేపడుతున్నట్లు ఆయన వివరించారు.**

**ఎఫ్ఐసీసీఐ రోడ్డు భద్రతా అవార్డులు & సింపోజియం 7వ ఎడిషన్ కార్యక్రమంలో, మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి రోడ్డు భద్రత ఒక ముఖ్యమైన అంశం అని అన్నారు. దేశంలో ఏటా దాదాపు ఐదు లక్షల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇందులో 1.8 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ 1.8 లక్షల మరణాలలో.. దాదాపు 66.4 శాతం మంది 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు వారే అని ఆయన పేర్కొన్నారు.**

**ఈ-రిక్షాల సంఖ్య భారతదేశంలో ఎక్కువవుతున్నాయి. ఈ తరుణంలో భారత్ ఎన్‌సీఏపీ లాంటి ప్రమాణాలు తీసుకురావలసిన అవసరం ఉంది. ఇది భద్రతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని నితిన్ గడ్కరీ వివరించారు. 2023లో భారత్ ఎన్‌సీఏపీ ప్రారంభమైంది. ఇది వాహనాల భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.**

**రోడ్డు ప్రమాదాలపై మరింత మాట్లాడుతూ.. హెల్మెట్లు ఉపయోగించకపోవడం వల్లే దాదాపు 30,000 మరణాలు సంభవిస్తున్నాయని, సీటు బెల్టులు ఉపయోగించకపోవడం వల్లే 16,000 మరణాలు సంభవిస్తున్నాయని ఆయన అన్నారు. ప్రమాదాలకు కారణాన్ని కనుగొనడానికి దేశంలోని వివిధ ప్రాంతాలలో భద్రతా ఆడిట్‌లు నిర్వహిస్తున్నట్లు గడ్కరీ అన్నారు.**
**రోడ్డు ప్రమాదాల గురించి రోడ్డు ప్రమాదం ఒక సామాజిక సమస్య. ఇతర రంగాలలో మనం విజయాలను సాధించాము. కానీ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో మాత్రం విజయం సాధించలేకపోతున్నామని గడ్కరీ అన్నారు. ఒకవేళ ప్రమాదాలు జరిగినప్పుడు.. ప్రమాద బాధితులను వెంటనే ఆసుపత్రులకు తీసుకెళ్లాలని ప్రజలను కోరారు, ఎందుకంటే ముందస్తు చికిత్స దాదాపు 50,000 మంది ప్రాణాలను కాపాడుతుందని అన్నారు.**





# బెంబేలెత్తిస్తున్న ప్రముఖ బ్యాంక్ రిపోర్ట్

ఆకాశమే హద్దుగా పెరుగుతున్న బంగారం ధరలు ఇప్పట్లో ఆగేలా లేవు. ఐసీఐసీఐ బ్యాంక్ అంచనా ప్రకారం 2026 ప్రథమార్థం చివరి నాటికి భారతదేశంలో బంగారం ధరలు రూ.1,25,000 వరకు పెరగవచ్చని చెబుతోంది. 2025లో ఇక మిగిలిన ఏడాది పది గ్రాముల బంగారం ధర రూ.99,500 నుంచి రూ.1,10,000 మధ్య ట్రేడవుతుందని, 2026 ప్రథమార్థంలో ఇది రూ.1,10,000 నుంచి రూ.1,25,000 వరకు పెరుగుతుందని ఐసీఐసీఐ బ్యాంక్ ఎకనామిక్ రీసెర్చ్ గ్రూప్ రీసెర్చ్ నోట్ తెలిపింది.'మా అంచనాల కంటే అమెరికా డాలర్ తో పోలిస్తే భారత రూపాయి చాలా క్షీణించిన స్థాయిలో ట్రేడ్ అయితే ఈ అంచనాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ కాలానికి డాలర్‌తో రూపాయి మారక విలువ సగటున 87.00 89.00 మధ్య ఉంటుందని అంచనా వేశాం' అని నివేదిక పేర్కొంది.

**అంతర్జాతీయ ప్రభావాలు**
అమెరికా ఫెడరల్ రిజర్వ్ ద్రవ్య సడలింపు అంచనాలు, అమెరికా ఆర్థిక వ్యవస్థపై నిరంతర సంస్థాగత ఆందోళనల మద్దతుతో 2025లో ఇప్పటివరకు ప్రపంచ బంగారం ధరలు 33 శాతం పెరిగాయని నివేదిక పేర్కొంది. ప్రపంచ బులియన్ 2025లో సగటున ఔన్స్‌కు 3,4003,600 డాలర్లు, 2026 ప్రథమార్థంలో ఔన్స్‌కు 3,6003,800 డాలర్లకు చేరుకుంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తీవ్రమైతే, ఈ పరిధులు మరింత తారుమారయ్యే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది.

**దేశీయ కారణాలు**
రూపాయి బలహీనపడటం (డాలర్‌తో పోలిస్తే రూ.87 -రూ.89 మధ్యగా ఉంటుందని అంచనా ) పండుగల కాలంలో బంగారం డిమాండ్ పెరగడం. బంగారం దిగుమతులు పెరగడం (జూన్ 2025లో 1.8 బిలియన్ డాలర్లు, జూలై 2025లో 4.0 బిలియన్ డాలర్లు) గోల్డ్ ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు అధికం కావడం ( జూలైలో రూ.1,260 కోట్లు, 2025లో ఇప్పటివరకు రూ.9,280 కోట్లు, 2024లో రూ.4,520 కోట్లు)

# జియో ఫైనాన్షియల్‌కు భారీగా నిధులు

**విస్తరణకు వీలుగా జియో ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు ప్రమోటర్ గ్రూప్ కంపెనీలు తాజాగా రూ. 3,956 కోట్ల పెట్టుబడులు సమకూర్చాయి. ఒక్కో వారంట్‌కు రూ. 316.5 ధరలో కంపెనీ బోర్డు 50 కోట్ల వారంట్లను జారీ చేసింది. వెరసి ప్రమోటర్ సంస్థలు సిక్కా పోర్ట్స్ అండ్ టెర్మినల్స్, జామ్‌నగర్ యుటిలిటీస్ అండ్ పవర్‌కు 25 కోట్లు చొప్పున వారంట్లను అందుకున్నాయి.**




తద్వారా రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్ ఎన్‌బీఎఫ్‌సీ.. జియో ఫైనాన్షియల్ రూ. 3,956 కోట్లు అందుకుంది. ఈ ఏడాది జూలైలో ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా ప్రమోటర్ గ్రూప్ సంస్థలకు మార్పిడికివీలయ్యే వారంట్ల జారీకి కంపెనీ బోర్డు అంగీకరించిన సంగతి తెలిసిందే. తద్వారా రూ. 15,825 కోట్లు సమీకరించేందుకు ప్రణాళికలు వేసింది.

ప్రమోటర్లుగా ముకేశ్ అంబానీ కుటుంబంతోపాటు.. ఇతర సంస్థలు ప్రస్తుతం కంపెనీలో ఉమ్మడిగా 47.12 శాతం వాటా కలిగి ఉన్నాయి. కాగా.. ఈ ఏడాది(2025-26) తొలి త్రైమాసికం(ఏప్రిల్ -జూన్)లో కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం 4 శాతం పుంజుకుని రూ. 325 కోట్లను తాకింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా రూ. 418 కోట్ల నుంచి రూ. 619 కోట్లకు జంప్ చేసింది.






# అఖండ2 మూవీ రిలీజ్ డేట్.. ఆ రోజైనా వచ్చేనా?

బాలకృష్ణ బోయపాటి కాంబోలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'అఖండ'. 2021 డిసెంబరులో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీంతో ఈ మూవీకి సీక్వెల్‌గా అఖండ2ను తెరకెక్కిస్తున్నారు. ఈ ఏడాది జూన్ 10న బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా టీజర్ కూడా రిలీజ్ చేశారు. అయితే ఈ నెలలోనే థియేటర్లలో విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడింది. పవన్ కల్యాణ్ హీరోగా వస్తోన్న ఓజీ సినిమా కోసం అఖండ2ను వాయిదా వేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. దీంతో బాలయ్య సినిమా ఇంకెప్పుడా అని ఆడియన్స్ ఎదురు చూస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఉంటుందా లేదా అంతకుముందే డిసెంబర్‌లోనే రానుందా అని ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకులు తెగ కన్ఫ్యూజ్ అవుతున్నారు. అఖండ2 విడుదల తేదీని ఇప్పటివరకు మేకర్స్ అధికారికంగా ప్రకటించలేదు. తాజాగా నందమూరి బాలకృష్ణ ఈ మూవీ రిలీజ్ డేట్‌పై హింట్ ఇచ్చేశారు. డిసెంబర్ తొలివారంలోనే అఖండ2 రానుందని చెప్పేశారు. అయితే విడుదల తేదీని మాత్రం వెల్లడించలేదు. ఈ లెక్కన డిసెంబర్ 5న శుక్రవారం కావడంతో అదే రోజు రిలీజ్ కావొచ్చని టాలీవుడ్ ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఆ రోజైనా రిలీజవుతుందా? లేదంటే సంక్రాంతికి పోస్ట్‌పోన్ అవుతుందా? అనే విషయంపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

# నాకోసం ప్రార్థిస్తూ ఉంటుంది, సారీ అమ్మా..

పిల్లలు ఎక్కడికి వెళ్లినా సరే జాగ్రత్త అని చెప్తుంటారు పేరెంట్స్. అందులోనూ వాతావరణం సరిగా లేనప్పుడు టూర్లు, ట్రిప్పులు అని బయటకు వెళ్తే కాస్త కంగారుపడుతూ ఉంటారు. ఎప్పుడెప్పుడు తిరిగొచ్చేస్తారా? అని ఎదురుచూస్తుంటారు. చెప్పిన మాట వినకుండా ట్రిప్పులో ఏమైనా సాహసాలు చేసేందుకు ఒడిగట్టారని తెలిస్తే ఇంటికొచ్చాక తల్లి చేతిలో అక్షింతలు పడటం ఖాయం!

**సారీ అమ్మ**

మెగా డాటర్ నిహారిక కొణిదెల పరిస్థితి కూడా అంతే! తాజాగా ఆమె తన ట్రిప్‌కు సంబంధించిన ఓ వీడియో షేర్ చేసింది. అందులో ఓ జలపాతానికి దగ్గరగా వెళ్లి సంతోషంతో గెంతులేసింది. 'నేను సురక్షితంగా ఇంటికి వచ్చేయాలని మా అమ్మ నాకోసం ప్రార్థిస్తూ ఉంటుంది. కానీ నేనేమో ఇలా ఎంజాయ్ చేస్తున్నాను, సారీ అమ్మ' అని రాసుకొచ్చింది. ఈ పోస్ట్‌కు నిహారిక వదిన, హీరోయిన్ లావణ్య త్రిపాఠి స్పందిస్తూ నవ్వుతున్న ఎమోజీని షేర్ చేసింది. ఈ సరదా వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

**నటిగా, నిర్మాతగా..**

నిహారిక కొణిదెల నటి మాత్రమే కాదు, నిర్మాత కూడా! ఒక మనసు, సూర్యకాంతం, డార్లింగ్ వంటి పలు చిత్రాల్లో నటించింది. తమిళంలో ఒరు నల్ల నాల్ పాతు సొల్రెన్, మద్రాస్‌కారన్ మూవీస్ చేసింది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పేరిట ఓ నిర్మాణ సంస్థను ప్రారంభించింది. ఈ బ్యానర్‌పై ఓటీటీలో ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, హలో వరల్డ్ వెబ్ సిరీస్‌లు తెరకెక్కాయి. హలో వరల్డ్ సిరీస్‌లో నిహారిక నటించింది కూడా! నిహారిక నిర్మాతగా కమిటీ కుర్రోళ్లు అనే తొలి సినిమా థియేటర్‌లో రిలీజ్ చేయగా ఇది బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టింది. ప్రస్తుతం తన బ్యానర్‌లో మరో మూవీ రూపుదిద్దుకుంటోంది.



# లావణ్య త్రిపాఠి క్రైమ్ థ్రిల్లర్ మూవీ.. ట్రైలర్ వచ్చేసింది!




**మెగా కోడలు లావణ్య త్రిపాఠి నటించిన లేటేస్ట్ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ టన్నెల్. ఈ చిత్రంలో అథర్వ మురళి హీరోగా నటించారు. ఈ సినిమాకు రవీంద్ర మాధవ దర్శకత్వం వహించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ చిత్రం థియేటర్లలో సందడి చేసేందుకు వస్తోంది. ఈ సినిమాను తమిళంతో పాటు తెలుగులోనూ విడుదల చేస్తున్నారు. లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా టాలీవుడ్‌లోనూ రిలీజ్ చేస్తున్నారు.**

తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చూస్తుంటే క్రైమ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ మూవీలో అథర్వ మువళి పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ క్రైమ్ థ్రిల్లర్ సెప్టెంబర్ 12న తమిళంతో పాటు తెలుగులోనూ థియేటర్లలో విడుదల కానుంది. కాగా.. ఈ సినిమాలో అశ్విన్ కాకుమాను విలన్‌గా నటించారు. క్రూరమైన హత్యలకు పాల్పడుతున్న ఓ సైకోను పోలీసులు ఎలా పట్టుకున్నారు? అనే కథాంశంతో ఈ చిత్రం సాగుతుందని ఇప్పటికే యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు జస్టిన్ ప్రభాకరన్ సంగీతమందించారు.

# స్ట్రీమింగ్‌కు సిద్ధమైన థ్రిల్లర్ వెబ్‌సిరీస్.. ఏ ఓటీటీలో అంటే?

'జెర్సీ'తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి శ్రద్ధా శ్రీనాథ్. ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే, వెబ్‌సిరీస్‌తో అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆమె నటించిన 'ది గేమ్: యు నెవర్ ప్లే అలోన్' సిరీస్ విడుదల తేదీ ఖరారైంది. 'నెట్‌ఫ్లిక్స్' ఒరిజినల్ సిరీస్‌గా రూపొందిన 'ది గేమ్' ఆ ఓటీటీలో అక్టోబరు 2 నుంచి స్ట్రీమింగ్ కానుంది. 'గేమ్ డెవలపర్ జీవితంలో ఇది క్లిష్టమైన సమయం' అంటూ స్ట్రీమింగ్ వివరాలను సదరు సంస్థ ప్రకటించింది. ఏయే భాషల్లో స్ట్రీమింగ్ అవుతుందో చెప్పలేదు. సోషల్ మీడియా వేదికగా పోస్టర్ విడుదల చేసింది. తనకు ఎదురైన సవాళ్లను మహిళా గేమ్ డెవలపర్ ఎలా అధిగమించిందన్న పాయింట్‌తో రూపొందిన సిరీస్ అని పోస్టర్‌ని బట్టి అర్థమవుతోంది.రాజేశ్ ఎం. సెల్వ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో సంతోశ్ ప్రతాప్, చాందిని తదితరులు కీలక పాత్రలు పోషించారు. ''ఇదొక థ్రిల్లర్ వెబ్‌సిరీస్ మాత్రమే కాదు. నేటి సమాజానికి ప్రతిబింబం లాంటిది. మన వివరాలు, రహస్యాలు డిజిటల్ తెరల్లో చిక్కుకున్నాయి. నిజానికి, మోసానికి మధ్య ఉండే సన్నని గీతే ఈ సిరీస్ కథాంశం'' అని డైరెక్టర్ తెలిపారు. తాము ఈ ఏడాదిలో రిలీజ్ చేయబోతున్న తొలి తమిళ వెబ్‌సిరీస్ ఇదేనని 'నెట్‌ఫ్లిక్స్' వైస్ ప్రెసిడెంట్ (ఇండియా) మోనికా షెర్గిల్ పేర్కొన్నారు.









# 'ఆల్కహాల్' కోసం నరేశ్, సత్య పంచ్ డైలాగ్స్ (టీజర్)

టాలీవుడ్ హీరో అల్లరి నరేశ్ నటించిన కొత్త సినిమా ఆల్కహాల్ టీజర్ విడుదలైంది. ఇందులో రుహానీ శర్మ హీరోయిన్‌గా నటిస్తుంది. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. దర్శకుడు మెహర్ తేజ్ మంచి కామెడీ టైమింగ్ పంచ్‌లతో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. తాజాగా విడుదలైన టీజర్‌లో నరేశ్, సత్యల మధ్య వచ్చిన కామెడీ పంచ్‌లు ఆకట్టుకుంటున్నాయి. ఈ మూవీలో నిహారిక ఎన్‌ఎమ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ ప్రకటించారు.




# జూనియర్ ఎన్టీఆర్ క్రేజ్ వేరే లెవెల్.. తెలుగు హీరోల్లోనే అత్యధిక ధర!

టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రపంచవ్యాప్తంగా ది మ్యాన్ ఆఫ్ మాసెస్‌కు డై హార్డ్ ఫ్యాన్స్ ఉన్నారు. ఆర్ఆర్ఆర్, దేవర, వార్-2 చిత్రాలతో జూనియర్ వరల్డ్ వైడ్‌గా క్రేజ్‌ను సొంతం చేసుకున్నారు. ఇటీవలే హృతిక్ రోషన్‌తో కలిసి వార్-2 చిత్రంలో ప్రేక్షకులను అలరించారు. కూలీతో పోటీపడిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఫర్వాలేదనిపించింది. ఈ సినిమాతో మన యంగ్ టైగర్ బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు.

అయితే జూనియర్ ఎన్టీఆర్‌కు మాత్రమే కాదు.. ఆయన ఫోటోకు కూడా ఇంత క్రేజ్ ఉందని అర్థమైంది. బులా రుబీ అనే పెన్సిల్ ఆర్టిస్ట్ జూనియర్ ఎన్టీఆర్ ఫోటోను తన టాలెంట్‌తో ఆవిష్కరించారు. తాజాగా ఈ ఫోటోకు అదిరిపోయే ధర వచ్చింది. ఇప్పటి వరకు ఏ తెలుగు హీరోకు చెందిన పెన్సిల్ ఆర్ట్‌కు ఇంత భారీ ధరకు అమ్ముడవ్వలేదు. తొలిసారి జూనియర్ ఎన్టీఆర్ ఆర్ట్‌కు ఏకంగా రూ.1,45,300 రూపాయలు అమ్ముడైంది. ఈ విషయాన్ని ఆర్టిస్ట్ బులా రూబీ ట్విటర్ ద్వారా షేర్ పంచుకుంది.

ఎన్టీఆర్ ఆర్ట్ సరికొత్త చరిత్ర సృష్టించింది.. నా పెన్సిల్ ఆర్ట్ ఇలా చరిత్ర సృష్టిస్తుందని నేను కలలో కూడా ఊహించలేదు. ఈరోజు నా జూనియర్ ఎన్టీఆర్ పెన్సిల్ ఆర్ట్ ఇప్పటివరకు అమ్ముడైన అత్యంత ఖరీదైనది. ఈ ఘనతకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అంటూ ట్విటర్‌లో పోస్ట్ చేసింది. ఇది చూసిన అభిమానులు దట్ ఈజ్ ఎన్టీఆర్ క్రేజ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. తన టాలెంట్‌తో ఎన్టీఆర్ ఫోటోను ఆవిష్కరించిన బులా రూబీకి అభినందనలు చెబుతున్నారు.

# ఆసియా కప్‌లో.. ఛాంపియన్ టీమ్ఇండియానే!

**ప్రతిష్ఠాత్మకమైన ఆసియా కప్ యూఏఈ వేదికగా మరి కొన్ని రోజుల్లోనే ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 9న మొదటి మ్యాచ్‌లో అఫ్గానిస్థాన్, హాంకాంగ్ తలపడనున్నాయి. టీమ్ఇండియా గ్రూప్ స్టేజ్‌లో తన మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో తలపడనుంది. అనంతరం సెప్టెంబర్ 19న ఒమన్‌తో పోటీ పడనుంది. 2023లో వన్డే ఫార్మాట్లో జరిగిన ఆసియా కప్.. ఈ సారి టీ 20 ఫార్మాట్లో జరగనుంది. డిపెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న టీమ్ఇండియా 2025 కప్‌ను కూడా సొంతం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది.**




**అత్యధికంగా ఎనిమిదిసార్లు..**

మొట్టమొదటి ఆసియా కప్ 1984లో యూఏఈ వేదికగా వన్డే ఫార్మాట్లో జరిగింది. రౌండ్ రాబిన్ పద్ధతిలో టీమ్ఇండియా విన్నర్‌గా, శ్రీలంక రన్నర్‌గా నిలిచింది. ఇప్పటి వరకు టీమ్ఇండియా అత్యధికంగా ఎనిమిదిసార్లు ఆసియా కప్‌ను కైవసం చేసుకుంది. తర్వాత శ్రీలంక ఆరుసార్లు సొంతం చేసుకుంది. 1984 నుంచి 2014 మధ్య 12 ఎడిషన్లు ఆసియా కప్ వన్డే ఫార్మాట్లోనే జరిగింది. అప్పటి వరకు టీమ్ఇండియా, శ్రీలంక చెరో అయిదు సార్లు కప్పును కైవసం చేసుకున్నాయి. పాకిస్థాన్ రెండుసార్లు విజేతగా నిలిచింది. 2014లో తొలిసారిగా అఫ్గానిస్థాన్ ఆసియా కప్‌లో తలపడింది. అప్పుడు శ్రీలంక విజేతగా, పాకిస్థాన్ రన్నర్‌గా నిలిచింది.

**పొట్టి క్రికెట్‌లోకి పరకాయ ప్రవేశం!**

ఆసియాకప్ తొలిసారిగా 2016లో టీ20 ఫార్మాట్లో జరిగింది. ఈ ఫార్మాట్లో జరిగిన తొలి ఆసియా కప్‌ను టీమ్ఇండియా ఎంఎస్ ధోనీ సారథ్యంలో కైవసం చేసుకుంది. అప్పుడు బంగ్లాదేశ్ రన్నర్‌గా నిలిచింది. 2014లో తొలిసారిగా ఆసియా కప్ ఆడిన అఫ్గానిస్థాన్ 2016లో పాల్గొనలేకపోయింది. అప్పుడు భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, యూఏఈ మాత్రమే పోటీపడ్డాయి. 2018లో మళ్లీ ఆసియా కప్ వన్డే ఫార్మాట్లో జరిగింది. 2022లో తిరిగి టీ20, 2023లో వన్డే ఫార్మాట్లో నిర్వహించారు. ప్రస్తుత 2025 ఆసియా కప్‌ను మళ్లీ టీ20 ఫార్మాట్లో నిర్వహించనున్నారు.

**అవీ.. ఇవీ..**

**టీమ్ఇండియా ఇప్పటి వరకు ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, ఒకసారి టీ20 ఫార్మాట్లో మొత్తంగా ఎనిమిదిసార్లు ఆసియా కప్ విన్నర్‌గా నిలిచింది**

**భారత జట్టు మూడుసార్లు (1997, 2004, 2008లో) రన్నర్‌గా నిలిచింది. ఈ మూడుసార్లూ శ్రీలంకే విజేతగా నిలిచింది.**

**శ్రీలంక ఇప్పటి వరకు అత్యధికంగా 7 సార్లు రన్నర్‌గా నిలిచింది. బంగ్లాదేశ్ మూడుసార్లు రన్నర్‌గా నిలిచింది. కానీ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా కప్ గెలవలేకపోయింది. అలాగే... 2012, 2014, 2016లో వరుసగా మూడుసార్లు ఆసియాకప్‌నకు బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇచ్చింది.**

**ఇప్పటి వరకు టీమ్ఇండియా ఒకే ఒక్కసారి మాత్రమే (1990/91) ఆసియా కప్‌నకు ఆతిథ్యమిచ్చింది**

**భారతజట్టు 1984, 1988, 1990/91, 1995, 2010, 2016, 2018, 2023లో ఆసియాకప్ విజేతగా నిలిచింది.**

**టీమ్ఇండియా 1995లో ఆసియా కప్ గెలిచిన తర్వాత మళ్లీ 2010 వరకు అంటే దాదాపు 14 సంవత్సరాల వరకు విజేతగా నిలవలేకపోయింది. ఈ సమయంలో నాలుగు ఆసియా కప్‌లు (1997, 2000, 2004, 2008) జరిగాయి.**

**1988, 1990/1991, 1995లో వరుసగా మూడుసార్లు (1992 నుంచి 1994 వరకు నిర్వహించలేదు) టీమ్ఇండియా ఆసియాకప్‌ను కైవసం చేసుకొని, హ్యాట్రిక్ విజయాలను నమోదు చేసుకుంది.**



## త్రుటిలో డబుల్ సెంచరీ చేజార్చుకున్న రుతురాజ్ గైక్వాడ్

దులీప్ ట్రోఫీలో భాగంగా వెస్ట్ జోన్, సెంట్రల్ జోన్ మధ్య సెమీఫైనల్ పోరు జరుగుతోంది. వెస్ట్ జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. 206 బంతుల్లో 184 పరుగులు చేశాడు. 89.32 స్ట్రైక్‌రేట్ తో రన్స్ రాబట్టిన రుతురాజ్ త్రుటిలో డబుల్ సెంచరీని చేజార్చుకున్నాడు. తొలుత టాస్ గెలిచి వెస్ట్ జోన్ బ్యాటింగ్ ఎంచుకుంది. మొదటి రోజు ఆటముగిసే సమయానికి ఆ జట్టు 6 వికెట్ల నష్టానికి 363 పరుగులు చేసింది.

ఓపెనర్లుగా వచ్చిన యశస్వి జైస్వాల్ (4), హార్విక్ దేశాయ్ (1) విఫలమయ్యారు. 10 పరుగులకే రెండు వికెట్లను కోల్పోయిన వెస్ట్ జోన్‌ను.. నాలుగోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రుతురాజ్ ఆదుకున్నాడు. అయితే అయిదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన శ్రేయస్ అయ్యర్ (25) నిరాశ పరిచాడు. తనకు లభించిన ఆరంభాన్ని పెద్ద స్కోర్‌గా మలచలేకపోయాడు. క్రీజులో తనుష్ కోటియన్ (65), శార్దూల్ ఠాకూర్ (24) ఉన్నారు. సెంట్రల్ జోన్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్, సరాన్ష్ జైన్ తలో రెండు వికెట్లు, దీపక్ చాహర్, హర్ష్ దుబే చెరో వికెట్ తీసుకున్నారు.

సౌత్‌జోన్‌కు, నార్త్ జోన్‌కు మధ్య మరో సెమీఫైనల్ మ్యాచ్ జరుగుతోంది. తొలుత టాస్ గెలిచిన నార్త్ జోన్ బౌలింగ్ ఎంచుకుంది. ఆటముగిసే సమయానికి సౌత్‌జోన్ 81 ఓవర్లకు గాను 3 వికెట్లు కోల్పోయి 297 పరుగులు చేసింది. ఓపెనర్ నారాయన్ జగదీశన్ 260 బంతుల్లో 148 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. మరో ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ 99 బంతుల్లో 43 పరుగులు చేసి అవుటయ్యాడు. దేవ్‌దత్ పడికల్ 71 బంతుల్లో 57 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. నార్త్ జోన్ బౌలర్లలో నిశాంత్ సింధు 2, అంశుల్ కాంబోజ్ 1 వికెట్ తీసుకున్నాడు.



## యుకీ బాంబ్రీ దూకుడు.. తొలిసారి గ్రాండ్‌స్లామ్ సెమీస్‌కు

భారత టెన్నిస్ డబుల్స్ నంబర్‌వన్ యూకీ బాంబ్రీ తన కెరీర్‌లో తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీ డబుల్స్ విభాగంలో సెమీఫైనల్‌కు ఫైనల్ చేరుకున్నాడు. న్యూయార్క్‌లో జరుగుతున్న యూఎస్ ఓపెన్ టర్నీలో మైకేల్ వీనస్ (న్యూజిలాండ్)తో జతకట్టి పురుషుల డబుల్స్ విభాగంలో ఆడుతున్న యూకీ సెమీస్‌లోకి ప్రవేశించాడు.

బుధవారం అర్ధరాత్రి జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో 14వ సీడ్ యూకీ-వీనస్ ద్వయం 63, 76, 63 తేడాతో 11వ సీడ్ నికోలా మెక్టిక్ రాజీవ్ రామ్‌పై విజయం సాధించింది. శుక్రవారం జరగబోయే సెమీస్‌లో బ్రిట్స్ నీల్ స్కుప్స్కి జో శాలిస్‌బరీ జోడీతో యుకీ మైకెల్ తలపడనున్నారు.

**ప్రీక్వార్టర్స్‌లో దూకుడు..**

అంతకుముందు ప్రీక్వార్టర్స్‌లో కూడా ఈ ఇండోకివీ ద్వయం అదరగొట్టింది. ప్రిక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో యూకీ-వీనస్ జోడీ 6-4, 6-4తో నాలుగో సీడ్ కెవిన్ క్రావిట్జ్-టిమ్ పుయెట్జ్ (జర్మనీ) జంటను ఓడించింది. 83 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండో-కివీస్ జోడీ నాలుగు ఏస్‌లు సంధించి, నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేసింది.

తమ సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థుల సర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది. మరోవైపు జూనియర్ విభాగంలో భారత ప్లేయర్ల పోరాటం ముగిసింది. బాలికల సింగిల్స్ రెండో రౌండ్‌లో మాయ రాజేశ్వరన్ 7-6 (7/1), 4-6, 3-6తో రెండో సీడ్ హనా క్లుగ్‌మన్ (బ్రిటన్) చేతిలో ఓడిపోయింది. డబుల్స్ తొలి రౌండ్‌లో మాయ (భారత్)-సినెల్లి (అర్జెంటీనా) జోడీ 2-6, 2-6తో జెలీనా (బెల్జియం)-లైమా (లిథువేనియా) జంట చేతిలో ఓటమి పాలైంది.

## టీ20ల్లో శుభ్‌మన్ గిల్ చాలా మెరుగయ్యాడు: టీమ్ ఇండియా మాజీ క్రికెటర్

మరి కొన్ని రోజుల్లోనే యూఏఈ వేదికగా ఆసియా కప్ ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 9న మొదటి మ్యాచ్ అఫ్గానిస్థాన్, హాంకాంగ్ మధ్య జరగనుంది. టీమ్ఇండియా తన తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 19నే బీసీసీఐ 15 మంది సభ్యులతో కూడిన టీమ్ఇండియా స్క్వాడ్‌ను ప్రకటించారు. భారత జట్టు టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టీ20 స్క్వాడ్‌లో చోటు దక్కించుకోవడమే కాకుండా, వైస్ కెప్టెన్‌గానూ ఎంపికయ్యాడు. టీమ్ఇండియా తరఫున గిల్ చివరిసారిగా టీ20 ఆడి సంవత్సరం కావస్తోంది. ఈ నేపథ్యంలో పొట్టిఫార్మాట్లో అతడి నైపుణ్యాల మీద పలువురు క్రికెట్ పండితులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే.. అతడికి టీమ్ఇండియా మాజీ క్రికెటర్.. ఇర్ఫాన్ పఠాన్ మద్దతుగా నిలిచాడు. గిల్ గత కొన్ని సంవత్సరాలుగా దూకుడు పెంచాడని, తన స్ట్రైక్‌రేట్ కూడా బాగా మెరుగైందని వివరించాడు.




'శుభ్‌మన్ గిల్ టీ20 క్రికెట్‌లో మునుపటి కంటే చాలా మెరుగయ్యాడు. ఐపీఎల్‌లో అతడు కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఆడినప్పుడు స్ట్రైక్‌రేట్ 125గా ఉండేది. అదే 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఆడుతున్నప్పుడు అది 150కి పెరిగింది. అతడు ఐపీఎల్‌లో నిలకడగా పరుగులు కూడా సాధించాడు' అని ఇర్ఫాన్ పఠాన్.. గిల్‌ను కొనియాడాడు.

**యూఎస్ ఓపెన్‌లో మెరిసిన ధోనీ!**

'ప్రస్తుతం టీమ్ ఇండియా కూడా తన ఆటతీరులో దూకుడును పెంచింది. నా ఉద్దేశంలో వేగంగా ఆడటానికి శుభ్‌మన్ గిల్ ఏ మాత్రం ఇబ్బంది పడకపోవచ్చు. మరో విషయం ఏంటంటే అతడు టీమ్ఇండియా టెస్ట్ కెప్టెన్.. అలాగే టీ20 జట్టుకు వైస్ కెప్టెన్. సారథిగా అతడు టెస్ట్ క్రికెట్‌లో ఎలా రాణించాడో మనం చూశాం. టీ20 క్రికెట్‌లోనూ అతడు దూకుడుగా ఆడతాడనడంలో ఏమాత్రం సందేహం లేదు' అని ఇర్ఫాన్ పఠాన్ విశ్లేషించాడు.

**ఆసియా కప్‌నకు భారత జట్టు ఇదే..!**

**సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, రింకు సింగ్**

## భారీగా తగ్గిన టీమ్ఇండియా జెర్సీ ధర..




టీమ్ఇండియా జెర్సీ ధర భారీగా పడిపోయింది. స్పాన్సర్‌గా డ్రీమ్ 11 తప్పుకున్న కొద్ది రోజులకే జెర్సీ ధర దాదాపు 80 శాతం మేర తగ్గింది. ఇండియా టీ20 ఇంటర్నేషనల్ జెర్సీ ధర ప్రస్తుతం అడిడాస్ వెబ్‌సైట్‌లో 1199 రూపాయలకు అందుబాటులో ఉంది. నిజానికి దీని అసలు ధర 5999. అలాగే ఇండియన్ వుమెన్స్ క్రికెట్ టీమ్ టెస్ట్ జెర్సీ కూడా 1199 రూపాయలకే అందుబాటులో ఉంది. ఇలా అకస్మాత్తుగా జెర్సీ ధరలు తగ్గించడానికి గల కారణాన్ని మాత్రం అడీడాస్ అధికారికంగా వెల్లడించలేదు.

యూఏఈ వేదికగా ఆసియాకప్ సెప్టెంబర్ 9 నుంచి, 28 వరకు జరగనుంది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు ఇటీవలే పార్లమెంటులో ఆమోదం పొందిన నేపథ్యంలో డ్రీమ్ 11 స్పాన్సర్ షిప్ నుంచి తప్పుకుంది. ఈ నేపథ్యంలో ఈసారి టీమ్ఇండియా జెర్సీ స్పాన్సర్ లేకుండానే ఆసియా కప్‌లో తలపడనుంది. నూతన స్పాన్సర్‌ను వెతికే ప్రక్రియను బీసీసీఐ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. ఆసక్తి గల కంపెనీల నుంచి బిడ్ల సమర్పణకు ఆఖరు తేదీని సెప్టెంబర్ 16గా నిర్ణయించింది.

అలాగే ఆయా కంపెనీలు పలు నియమ, నిబంధనలకు లోబడి ఉండాలని షరతులు విధించింది. ముఖ్యంగా ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ 2025ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించొద్దని పేర్కొంది. స్పాన్సర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకునే కంపెనీలు ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్, గాంబ్లింగ్‌తో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ ఎలాంటి సంబంధం కలిగి ఉండకూడదని స్పష్టం చేసింది. ఆయా కంపెనీలు కేవలం భారత్‌లోనే కాదు.. ప్రపంచంలో కూడా ఇలాంటి సేవలు అందించకూడదని తేల్చింది. అలాగే ఈ బిడ్డింగ్‌లో పాల్గొనాలనుకునే కంపెనీల వార్షిక టర్నోవర్ కనిష్ఠంగా రూ.300 కోట్ల రూపాయలైనా ఉండాలని బీసీసీఐ స్పష్టం చేసింది. టీమ్ఇండియాకు డ్రీమ్ 11 కంటే ముందు బైజూస్, ఒప్పోలు స్పాన్సర్లుగా వ్యవహరించాయి.

## భారత బాక్సర్లకు సవాల్



**నేటి నుంచి ప్రపంచ చాంపియన్‌షిప్**
**నిఖత్, లవ్లీనాలపై దృష్టి**
**సెప్టెంబర్ 14 వరకు పోటీలు**

**లివర్‌పూల్:** రెండేళ్ల క్రితం జరిగిన వరల్డ్ చాంపియన్‌షిప్‌లలో భారత బాక్సర్లు మెరుగైన ప్రదర్శనతో సత్తా చాటారు. మహిళల విభాగంలో మన బాక్సర్లకు నాలుగు స్వర్ణాలు దక్కగా, పురుషుల విభాగంలో మూడు కాంస్యాలు లభించాయి. అయితే ఆ తర్వాత మన బాక్సర్ల ప్రభ తగ్గింది. అటు ఆసియా క్రీడల్లో, ఇటు పారిస్ ఒలింపిక్స్‌లో కూడా పేలవ ప్రదర్శనతో మన ప్లేయర్లు విఫలమయ్యారు.

ఈ ఏడాది వరల్డ్ కప్‌లలో ఫర్వాలేదనిపించినా... దీంతో పోలిస్తే వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పోటీ చాలా ఎక్కువ. 65 దేశాలకు చెందిన 550 మంది బాక్సర్లు ఇందులో పాల్గొంటుండగా... పారిస్ ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన 17 మంది ఇక్కడ బరిలో నిలవడం విశేషం. ఈ నేపథ్యంలో రెండేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ చాంపియన్‌షిప్‌కు రంగం సిద్ధమైంది. నేటి నుంచి ఈ నెల 14 వరకు పోటీలు జరుగుతాయి. భారత్ నుంచి పురుషుల, మహిళల విభాగాల్లో కలిపి 20 మంది బాక్సర్లు బరిలోకి దిగుతున్నారు.

**మూడో మెడల్‌పై నిఖత్ గురి...**

తెలంగాణ ప్లేయర్ నిఖత్ జరీన్ మరోసారి ప్రపంచ వేదికపై తన సత్తా చాటాలని పట్టుదలగా ఉంది. గతంలో రెండుసార్లు (2022, 2023)లలో ఆమె చాంపియన్‌గా నిలిచింది. అయితే ఈ రెండు సందర్భాల్లో ఆమె 52 కేజీలు, 50 కేజీల విభాగంలో బరిలోకి దిగింది. ఇప్పుడు ఈవెంట్ మారిన నిఖత్ 51 కేజీల కేటగిరీలో పోటీ పడనుంది. దాంతో ఆమె కొత్తగా సన్నద్ధం కావాల్సి వచ్చింది. పారిస్ ఒలింపిక్స్‌లో ఇదే వయో విభాగంలో ఆడిన నిఖత్...రెండో రౌండ్‌లోనే ఓటమి పాలైంది. ఇప్పుడు కూడా ఆమె తగిన స్థాయిలో సాధన చేయలేకపోయింది. పారిస్‌లో పరాజయం తర్వాత నిఖత్ ఒకే ఒక టోర్నీలో అది కూడా జాతీయ స్థాయిలోనే ఆడింది. టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత, వరల్డ్ చాంపియన్‌షిప్‌లో మూడు పతకాలు సాధించిన లవ్లీనా బొర్గొహైన్ కూడా తన స్థాయికి తగ్గ ప్రదర్శన ఇవ్వాలని భావిస్తోంది. 75 కేజీల కేటగిరీలో తలపడనున్న లవ్లీనాకు కూడా సరైన ప్రాక్టీస్ లభించలేదు.

**ఎక్కువ మంది కొత్తవారితో...**

మహిళల బృందంతో పోలిస్తే పురుషుల విభాగంలో అనుభవజ్ఞులైన భారత బాక్సర్లు తక్కువ మంది ఉన్నారు. 2023లో జరిగిన గత ఈవెంట్‌లో పతకాలు సాధించిన నిశాంత్ దేవ్, దీపక్ భోరియా, హుసాముద్దీన్ వేర్వేరు కారణాలతో ఈసారి టోర్నీకి దూరమయ్యారు. సుమీత్ కుందు, 2021 వరల్డ్ యూత్ చాంపియన్ సచిన్ సివాచ్, హర్ష్ చౌధరీలకు మాత్రమే గతంలో వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్న అనుభవం ఉంది.

మిగతా యువ బాక్సర్లంతా తమ ప్రతిభను ప్రదర్శించేందుకు దీనికి సరైన వేదికగా వాడుకోనున్నారు. వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్న బాక్సర్లందరికీ ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 1 వరకు షెఫీల్డ్‌లో ప్రత్యేక శిక్షణా శిబిరం కూడా జరిగింది.



**భారత జట్ల వివరాలు: పురుషుల విభాగం:** జాదుమణి సింగ్ (50 కేజీలు), పవన్ బర్త్‌వాల్ (55 కేజీలు), సచిన్ సివాచ్ (60 కేజీలు), అభినాశ్ జమ్వాల్ (65 కేజీలు), హితేశ్ గులియా (70 కేజీలు), సుమీత్ కుందు (75 కేజీలు), లక్ష్య చహర్ (80 కేజీలు), జుగ్నూ అహ్లావత్ (85 కేజీలు), హర్ష్ చౌధరీ (90 కేజీలు), నరేందర్ బెర్వాల్ (ప్లస్ 90 కేజీలు).

**మహిళల విభాగం:** మీనాక్షి హుడా (48 కేజీలు), నిఖత్ జరీన్ (51 కేజీలు), సాక్షి (54 కేజీలు), జైస్మీన్ లంబోరియా (57 కేజీలు), సంజు ఖత్రి (60 కేజీలు), నీరజ్ ఫొగాట్ (60 కేజీలు), సనమచ చాను (70 కేజీలు), లవ్లీనా బొర్గొహైన్ (75 కేజీలు), పూజ రాణి (80 కేజీలు), నుపూర్ షెరాన్ (ప్లస్ 80 కేజీలు).